చిన్నకథ

సన్నజాజుల నెక్‌లెస్

ఆఫీసు గడియారం అయిదు గంటలు కొట్టింది-భారంగా. ఆ ఘడియకోసం అయిదు గంటల మండి అణువణువూ-క్షణమొక యుగంగా-వేయి కళ్ళతో ఎదురు చూసింది. ఫైల్స్ పక్కకి నెట్టేసి కుర్చీలోంచి లేచాను.

రోడు మీద కొచ్చాక సిగరెట్టు వెలిగించుకుని నడుస్తున్నాను. కాలేజీ డిపిద్దగర కొచ్చేసరికి-కాలేజీ వదిలారు కాబోలు-బిలబిలా విద్యార్థులూ, కిలకిలా విద్యార్థినులూ ఎదురయారు. చిక్కూ-బింకా లేని జీవితం బాధ్యతల భారం ఎరుగని బతుకు! ఆ రోజులు తిరిగి నాకు రావు!

ఇంకొంచెం దూరం పోయేసరికి చిలకా గోరింకల్లా సాధ్యమైనంత దగ్గరగా ప్రేయసీ ప్రియులు...చేయి చేయి కలుపుకొని భార్యా భర్తలూ-అందమే నడుస్తున్నట్లుగా...ఆనందమే ప్రవహిస్తున్నట్లుగా జీవితానికి పోతున్నారు కాబోలు! దేనికయినా పెట్టి పుట్టాలి-అంటారు అందుకే మా కారద లాంటివారు.

పొద్దున్న ఆఫీసుకు వస్తుంటే శ్రీమతి జారీ చేసిన ఉత్తర్వు గుర్తుకు వచ్చింది-కాఫీ పొడి తీసుకురావాలి! కిరాణామార్టు యింకా పైకి రిక్షాలోగాని రాదు.

జీతం అందగానే పొగు పొడి తెచ్చాను. ఖరీదు రూపయ్యో రాలేదు. వదిహేను రోజులకే పొగు కాఫీ పొడి అయిపోయింది.కనీసం ఓ అరపొగయినా తీసికెళ్ళగాని తిరిగి ఒకటో తారీఖు రాదు.

చేయి 'దురుక్కు' మన్నది-సిగరెట్టయి పోయింది. సిగరెట్టు క్రింద పారేసి అరిగిపోయిన అకు చెప్పులో అర్చుతున్నాను. అట్టు పెట్టాకటి బట్టీదుంచి సిగరెట్టు పక్కగా.

అదేమిటయి ఉంటుంది?-సందేహం కలిగింది.

ఆ పెట్టెలో వంద రూపాయల కాగితాలు కట్టు ఉండకూడదు?-దరిద్రం తీరిపోతుంది. ఎందు కొచ్చిన ఊహాగానం!

తీసి చూస్తేనరి!-చుట్టూ చూశాను ఎవరయినా చూస్తున్నారేమోనని. నాలుగు గజాల దూరంలో - ముందుగా-కి పోట్టు దగ్గర నిల్చున్న అటు తిరిగి నలుగురు సిగరెట్టు కాల్చుకుంటున్నారు. నలభై గజాల దూరంలో ఎవరో ఇద్దరు-దంపతులు కాబోలు-వస్తున్నారు. అంతే ఇంకెవరూ లేరు. సామాన్యంగా కొన్ని కొన్ని వేళల ఆ వీధి నిర్మానుష్యంగానే ఉంటుంది.

పెట్టితీసి చూడాలంటే భయంగా ఉన్నది. ఎందుకు నా కంత భయం. ఏమో తెలియదు. కాని భయం కలుగుతున్నమాట మాత్రం నిజం. రోడ్డుమీద పడివున్న పెట్టె చేతికి తీసికొని అందులో ఏ ముందో చూస్తే తప్పేమిటి?-అని నాకు నేను ధైర్యం చెప్పుకున్నా, నా వీపు నేను చరుచుకున్నా,...నా గుండె నేను దిటవు పరుచుకున్నా...లోపల, లోలోపల భయం గిరగిర తిరుగుతూనే ఉన్నది.

అయినా ఆ పెట్టెలో ఏముందో చూడాలనే ఉత్కంఠబలియమై ఉండటంవల్ల నా చేతులు తోనే ఆ పెట్టెను తీయించింది.

చుట్టూ చూస్తూనింకోసారి...గుండెలు వేగంగా కొట్టుకుంటూండగా కుడిచేతుల్తో పెట్టె మూత తెరవాను.

కళ్ళు జిగేల్మన్నయ్...గుండెలు మరీ వేగంగా కొట్టుకుంటున్నయ్...చేతులు మరీ కణుకుకున్నయ్.

కలా! నిజమా?!-కళ్ళు తుడుచుకు మరీ చూశాను. తాకి చూశాను. కల కాదు. నిజమే!

సన్నజాజుల నెక్‌లెస్! సరికొత్త సన్నజాజుల నెక్‌లెస్!! అస్తమయారుణ స్వర కాంతిలో రోజాదుమూనంగా మెరిసిపోతున్నది...వింత వింత కాంతుల-వెదజిమ్ముతోంది!

ఇలాంటి సన్నజాజుల నెక్‌లెస్ కోసమే శ్రీమతి ఎన్నాళ్ళనుంచో కలవరిస్తోంది! నేనూ కొందామనే అనుకుంటున్నాను. కాని ఎప్పటికప్పుడు ఏవో ఖర్చులు తగుల్తూనే ఉన్నయ్, కొంటానికి వీలుపడటం లేదు. పెళ్ళయాక మూడు పంటలు వచ్చాయ్. కట్నంకింద ఎకరం పొలం యిచ్చారు. ఆ ఎకరం పంటలో దాదాపు రెండు వందల రూపాయలు వచ్చాయ్. మొదటి పంటతో ఉద్యోగంలో చేరటానికి డిపాజిట్ కట్టాను. రెండో పంటలో గుడ్డలు కుట్టించుకున్నాము. ఇక మూడో పంట రాబోతున్నది కొద్ది రోజుల్లో. ఆ పంటలో నాకూ శ్రీమతికి సన్నజాజుల నెక్‌లెస్ కొనిపెట్టాలి. రాళ్ళ నెక్‌లెస్ కానే తాహతెలూ లేదు,సన్నజాజుల నెక్‌లెస్. అందుకనే శ్రీమతి కనీస కోరిక. ఆ కోరికయినా తీర్చటం శ్రీమతి డబ్బుతోనే! జీతం రాళ్ళలో మిగిలే దేమీ ఉండదు కాబట్టి పైగా వచ్చే సంవత్సరపు పంట బారసాల ఖర్చుకంటూ శ్రీమతి పుట్టింటివాళ్ళు కేటాయించారుట!-సిగ్గుపడుతూ శ్రీమతే చెప్పింది. ఓ సుందర సాయంసమయాన. ఇప్పటినుంచీ పిల్లలు లేకపోతే యేమో!

దంపతులు వింతగా చూసూ నన్ను దాటిపోయారు, ఆ నెక్‌లెస్ అలా చూసూ నిల్చున్నాను. వారంతకు వారే ఆశ్చర్యంకలిగింది-మొట్టమొదట పెట్టె చేతికి తీసికోవటానికి భయపడినవాడికి అందులోని నెక్‌లెస్‌నుచూసూ 'ఎలా అంతసే పోలించకలిగినా అని!

కిళ్ళీకొట్టు దగ్గర నిల్చున్న నల్గురు సిగరెట్లు తాగటం అయిపోయింది.వారిలో ఒక యువకుడు వెళ్ళిపోయాడు. మిగిలిన ముగ్గురు ఏదో మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. కొట్టు వాడు కూడా వాళ్ళతో కలిసి నవ్వుతున్నాడు.

ఎవరిదో ఈ నెక్‌లెస్! ఎలా పారేసుకున్నారో పాపం! ఏమా నాకు తెలియదు. ఎవరిదయితే నాకేం? ఎలా పారేసుకుంటే నా కెందుకు? నాకు దొరికింది. దొరికిన వస్తువు వింటికి తీసికెళ్ళితప్పేముంది? దొంగతనమేమీ కాదుగా!

తప్పని ఎవరన్నారు? దొంగతనమే కాక రాపాదించారు? నాకే నవ్వు వచ్చింది. నెదవది! అంతరాత్మ అనేది ఒకటి ఉండి అలా బాధిస్తుంటుంది.

ఈ నెక్‌లెస్ కనుక యింటికి తీసికెళ్ళే యిక నేరోకటి శ్రీమతికి కొనక్కర్లేదు. ఆ డబ్బు పెట్టి నేను ఓ రిస్టువాచీ కొనుక్కోవచ్చును. టైమ్ తెలియక దప్పిపోతున్నాను. ఆఫీసుకు పోయేసరికి రోజూ ఏదో వదిహేనోనిమిషాలాలస్యమౌతున్నది. ఆఫీసర్ చేత తిట్లు తప్పడంలేదు. వాచీ ఎలో అవసరం! కాని ఎలా కొనటమో అర్థం కావటంలేదు. ఆ మాటే అన్నాను శ్రీమతితో.

'ఎలాగేమిటండీ! భాగ్యరంగారు కొనుక్కోలేదు. ఆయన చేసేది వందరాళ్ళ ఉద్యోగమేగా-అంటుంది శ్రీమతి.

అమ్మో! అంతపనే! నేను వాచీ లేకుండా నయినా ఉంటాను. ఆఫీసరు చేత తిట్లయినా తింటానుగాని... ఆ పని మాత్రం నేను చేయలేను. కొంచదేసి బయట పడిందంటే గొంతు మీదికి వస్తుంది. ఈ పనే వందరాళ్ళ కూడా లేకుండా పోతయ్-అని నే నంటే శ్రీమతి నవ్వుతుంది. నవ్వి అంతలోనే బొంగురు గొంతుకతో బరువుగా:-

"అయితే నాకు నెక్‌లెస్ వద్దు లేండి....మీరు వాచీ కొనుక్కోండి అవసరమయినాయనుకుంటే....నా వద్దకు నెక్‌లెస్ లేకపోతే కొంపేమీ మునిగదుగా!"-అంటుంది.

"కాదులే పిచ్చిదీ" అంటాను నేను.

అటు ఎవర్నీ అన్యాయం చేయటం కాదు... లంచం పుచ్చుకోవటమూ కాదు. శ్రీమతికి సన్నజాజుల నెక్‌లెసూ, నాకు వాచీ ఒక్కసారిగా వచ్చేస్తయ్. శ్రీమతి కోరినట్లు వచ్చే సంవత్సరపు పంట బారసాల ఖర్చు కుపయోగించుకోవచ్చు.

సన్న జాజుల నెక్‌లెస్ సింగారించుకుని...బోసి నవ్వుల అందాల పిన నెత్తుకు—శ్రీమతి నవ్వుల గువ్వల కుమ్మరిస్తూ సౌజన్యాన్ని పంచిపెట్టి మనోవేదంలో. పొద్దనందుకోవటానికి నే చేతులు చాస్తే పొద చేతిని గల వాచీ వంక కొత్తగా చూస్తుంది.

అప్రయత్నంగా నవ్వుకున్నాను. నా అంతరాంతరాల్లోనూ తండ్రిని కావాలనే వాంఛ దాగి ఉన్నది కాబోలు! అన్నాళ్ళదాకా శ్రీమతే మాతృత్వాన్ని పొందిస్తున్నది అనుకున్నాను.

తలుపు క్రీరుమన్నది. ఎవరో బయటికి వచ్చారు. చూశాను. పెట్టె మూతవేసి పోబోతున్నారు ఇద్దరు జనమంతా విడిపోతున్నారు. నేనూ బయల్దేరబోతున్నాను — అంతలోకి ఒక యువ—తెల్లని పాంటులోకి తెల్లనిషర్ట్ టక్ చేసి, బ్రౌన్ క్రిపసోల్‌తూ, నోట్లో జరీ ధైన సిగరెట్టుతో—ముందుకు వచ్చాడు.

వచ్చి ఆ అబ్బాయి చేతిలోంచి ఆ నెక్‌లెస్ పెట్టెను ఊడలాక్కున్నాడు. నా కాశ్చర్యం కలిగింది. ఆతని ఉద్దేశ మేమిటో అర్థంకాలేదు.

"దగుల్బాజీ నెదవా! ఇది నీదట్రా! జాబా గార్డెన్స్ నించీ మహారాణిపేటలో మీ యింటికి తీసికెళ్ళాన్నేనా? ఎంత కష్ట కల్పించావురా దొంగ గాడివా! నీకూ యిల్లుందట్రా? వద. మాపిడ్డువూగాని" అంటూ వాడి మెడమీద గట్టిగా కొట్టాడు బలమైన చేత్తో.

ఆ అబ్బాయి కళ్ళు కారుమొయిళ్ళయి తర్వి మ మ మ అరుస్తుంది మూగగా-శ్రీమతి హృదయంతో కోరిన, మనసులో అభిలషించిన సన్నజాజుల నెక్‌లెస్ కొనలేనందుకు.

ఆ క్షణాల్లో నే అనుభవించే బాధను శ్రీమతి గమనిస్తుంది కాబోలు! నక్కకి తిరిగి చెమట వెంగుళ్ళు తుడుచుకొని, అలుకులేని ఆవేదనను అంతరాంతరాల్లోనే అణుచుకొని అంటుంది:

"ఎందుకండీ! అంతగా యిదయిపోతారు. పోలీసులా ప్రగతిదొంగను పట్టుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. నా ఉద్దేశం నే అనుకోవటం దొరుకుతుందనే."

"అది దొరక్కపోతే యేం? మనం యింకోటి కనుక్కోలేమా? ఎల్లకాలం ఈ నెదవ వందరాళ్ల ఉద్యోగమే చేస్తామా? ప్రమోషన్నైనా రాదు.ంది, లేకపోతే ఇంకో పెద్ద ఉద్యోగం చూసుకుంటాం" అంటాను నేను శ్రీమతి పల్లని కనుపాపలను చూస్తూ. శ్రీమతి పల్లని కళ్ళు మెరుస్తయ్-తెల్లగా, మిలమిలా.

పోయిన నెక్లెస్ పోలీసులకు దొరకటం ఎంత సంభవమో, నాకు ప్రమోషను రావటంగాని, పెద్ద ఉద్యోగం రావటంగాని అంతసంభవమే!-అని నా హృదయంలో ఓ మూల నుస్పష్టస్పష్టంగా ధ్వనిస్తూనే ఉంటుంది.

కాని శ్రీమతి పాపం! పిచ్చి శ్రీమతి ఆ రెండూ సంభవమే అనుకుంటుంది. ఆ ఆశతోనే ఎదురు చూస్తున్నది శ్రీమతి-తన కనీస కోరిక తీర్చే రోజుకోసం.

కాని ఒక్కటేమాత్రం నిజం—అందాల సన్నజాజుల నెక్లెస్ శ్రీమతికి అందని అందం... అందని ఆనందం. సన్నజాజుల నెక్లెస్ పెట్టుకోవాలనే కనీసకోరిక శ్రీమతికి తీరని కోరిక!

ఈ కథంతా తెలిసిన...ఆ సన్నజాజుల నెక్లెస్ కథ కాధారమైన దేశ కాల పరిస్థితుల నర్థం చేసుకున్న...మా కారద అంటుంది—"దేనికయినా పెట్టి పుట్టాలి" అని.

ఈ కథ చదివిన సంధ్య-కొంచెంగా నేటి విజ్ఞానశాస్త్రాన్ని చదివి అర్థం చేసుకున్న సంధ్య—"కారదనేది క్వైట్ మీనింగ్‌లెస్ అండ్ మోస్ట్ అబ్సర్డ్...అదంతా మన చేతకానితనం...కొనుక్కున్నది పారేసుకోవటమూ, పైగా క్రిందటి జన్మలో-ఆ దనలు నాకు నమ్మకం లేదనుకోండి-పెట్టాలిటు...పెట్టి మళ్ళీ పుట్టాలిటు...హుం-అప్పుడుగాని యీ కోరికలు తీరవు. నాదగ్గర అంటే అన్నావు గాని యింకెవరి దగ్గరా అనకు నవ్వుతారు"—అని కారదమీద పడుతుంది.

వారిద్దరూ—కారదా, సంధ్యా—అనే దాంట్లోని నిజానిజాలా గురించి నే ఏ వాటికీ ఆలోచిస్తూనే ఉన్నాను...ఆలోచించలేక...ఒక నిర్ణయానికి రాలేక సతమతమయి పోతున్నాను. ఈ ఆలోచన ఎప్పటికీ తెగదేమో!!

చెవిటివారికి శస్త్రచికిత్స

మద్రాసుకు అమెరికన్ వైద్య ప్రముఖుని ఆగమనం

మద్రాసు, డిసెంబర్ 7—న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో చెవిశస్త్రచికిత్స సలహాదారుడు డాక్టర్ శామ్యూల్ రోజెన్ శనివారం ఉదయం ఇక్కడికి వచ్చి మూడు రోజులు వుంటారు. ఆయన కన్నెమెరా హోటల్‌లో బస చేస్తారు.

శనివారం, సోమవారం స్పాన్సీ ఆసుపత్రికి వెళ్లి అక్కడి రోగులను పరీక్ష చేస్తారు. కొద్ది మందికి ఆపరేషన్ కూడా చూపిస్తారు.

ఆయన వెంట వారు కూడా వెళ్లారనరు.

కలకత్తా మెడికల్ కాలేజీలో చెవిటివారికి ఆధునిక శస్త్రచికిత్స యిలా అందుబాటులోకి వచ్చిన తరువాత పోయిన తంగళి పాఠకులకు వివరిస్తాము.



ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ గడచిన సోమవారం 73 వ జన్మదినోత్సవంనాడు శ్రీమతి విద్యాది బహూకరించిన తన విగ్రహం పక్కన కూర్చున్నారు. (విగ్రహం ఎడమ వైపున వున్నది)

శ్రీ

కొండముది హనుమంతరావు

పతితల సముద్ధరణ

రాజమండ్రిలో శ్రీ వీరేశలింగంగారి పేర మొదటి మహిళా శరణాలయం స్థాపన

ఆంధ్ర రాష్ట్రంలో రాజమహేంద్రవరంలో పతిత స్త్రీల సముద్ధరణకు శరణాలయం స్థాపించబడడంతో, సాంఘిక సంక్షేమ రంగంలో భారతావని మరొక ముందడుగు వేసింది. నైతికంగా పతనమైన స్త్రీలనూ, బాల్యంనుంచి వివిధ లయిన స్త్రీ పురుష, బాలలనూ సంస్కరించి పునరుద్ధరించడానికిగాను దేశవ్యాప్తంగా అమలు జరపబడే పథకంలో భాగంగా నెలకొల్పబడే శరణాలయాలలో ఇది మొట్ట మొదటిది. దేశీయాంగ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి కేంద్ర సామాజిక సంక్షేమ సంస్థ యీ పథకాన్ని అమలు జరుపుతోంది. ఈ పథకం క్రింద మొట్టమొదట్లో 9 రక్షణ కేంద్రాలనూ, 27 శరణాలయాలనూ నెలకొల్పేందుకు కొద్ది రోజుల క్రితం ఒక కార్యక్రమం మంజూరు అయింది.

ఆంధ్ర రాష్ట్రంలో సంస్కరణతో ద్యమానికి పితామహులైన కీర్తిశేషులు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి జన్మస్థానమైన రాజమండ్రిలో మొదటి మహిళా శరణాలయానికి ప్రారంభోత్సవం జరగడం ఎంతో సమంజసం. ఈ శరణాలయానికి ఆయన పేరు పెట్టారు. ఆయన పేరుమీదుగా నిర్వహించబడుతున్న దర్శకత్వ సంఘం అన్నలు కూడా ఈ సంస్థకు చెందుతాయి. ఏ ఆశయాల సాధన కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడో ఆ ఆశయాలను సంపూర్ణంగా సాధించడానికి ఈ శరణాలయం కృషి చేస్తుంది.

ఈ రక్షణ గృహాలు శరణాలయాలు అవ్వడానికి వాటిని స్థాపించడానికి కారణాలేమిటి?

కొంతకాలం క్రితం కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ శిక్షణతరం సంస్కరణ, సాంఘిక, నైతిక పరిశీలన కార్యక్రమం నలభై సంఘాలను రెండేసి నియమించింది. ఆ సంఘాలు సమర్పించిన నివేదికలే ఈ పథకానికి మూలం. 1955 వ సంవత్సరాంతంలో ఆ నివేదికలు ప్రచురించబడ్డాయి. ఈ నివేదికలను పరిశీలించడానికి కేంద్ర సంస్థ శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత క్రింద ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఆ సంఘం ఈ రెండు నివేదికలను పరిశీలించి, వాటిలోని ప్రధాన సిఫారుసులను ఉమ్మడిగా అమలు జరుపవలసినవని సూచించింది.

నైతిక పతనానికి కారణాలు

గృహస్థాశ్రమాలు, లేదా దాంపత్యం-ఇవే కారణాలుగా అనేకమంది మహిళలు, బాలికలూ అవివేక జీవనానికి పాల్పడుతున్నారని ఆలాటి నైతిక నేరాలకొడిగడుతున్నారని యీ సంఘాలు జరిపిన పరిశీలనవల్ల తేలింది. అందువేత ఇలాంటి వారిని సాధుభావితో చేరదీసి, ఉపాధి కల్పించడంద్వారా వారిని తిరిగి సన్మార్గులుగా చేయవలసివుంది.

ఇందుకై, ప్రభుత్వ స్థాయిలో, పరిశీలన, అవధికారసంస్థల మహాకారంలో శరణాలయాలను స్థాపించవలసి పెట్టబడింది. ఈ పథకం క్రింద రాష్ట్రానికి ఐదు చొప్పున 80 రక్షణ కేంద్రాలూ, జిల్లా కొటా చొప్పున 330 శరణాలయాలు నెలకొల్పబడతాయి. ఇందుకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో పదిన్నరకోట్ల రూపాయలు వ్యయంకాగలదు.అధిక ధనవ్యయంతో కూడుకొన్నందువల్ల ఈ పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించ పూనుకొంది. అయితే ఈ పథకం బయట్పడగా అమలు జరగడానికి స్వచ్ఛంధ సంక్షేమ సంస్థల, యువత, సమాజం సహాయ సహకారాలు ఎంతో అవసరం. బాలనేరస్థులను సంస్కరించి వారిని సన్మార్గంలో పెట్టడానికి ఇలాంటి సహాయం పొందవలసివుంది.

శరణాలయాలు రక్షణ కేంద్రాలు

నైతికంగా పతితలైన స్త్రీలు కొంతకాలం శిక్ష అనుభవించి జైళ్లలోనుంచి విడుదలయిన బాలలు మొదట్లో ఈ శరణాలయాలకు పంపబడతారు. వీళ్లకి ఇవి వారికి మజిలీల లాంటివి. వారిని అక్కడ కొంతకాలం మాత్రమే అంటే రెండు మూడు నెలలు వుంచుతారు. ఈ స్వల్ప కాలంలో ఏదైనా ఉద్యోగం సంపాదించుకొన్న వారు లేదా తమ స్వగృహాలకు తిరిగి వెళ్లదల్చుకొన్నవారు ఈ శరణాలయాల నుంచి బయటకు పంపబడతారు. వీళ్లకి ఇవి వారికి మజిలీల లాంటివి. వారిని అక్కడ కొంతకాలం మాత్రమే అంటే రెండు మూడు నెలలు వుంచుతారు. ఈ స్వల్ప కాలంలో ఏదైనా ఉద్యోగం సంపాదించుకొన్న వారు లేదా తమ స్వగృహాలకు తిరిగి వెళ్లదల్చుకొన్నవారు ఈ శరణాలయాల నుంచి బయటకు పంపబడతారు. వీళ్లకి ఇవి వారికి మజిలీల లాంటివి. వారిని అక్కడ కొంతకాలం మాత్రమే అంటే రెండు మూడు నెలలు వుంచుతారు. ఈ స్వల్ప కాలంలో ఏదైనా ఉద్యోగం సంపాదించుకొన్న వారు లేదా తమ స్వగృహాలకు తిరిగి వెళ్లదల్చుకొన్నవారు ఈ శరణాలయాల నుంచి బయటకు పంపబడతారు. ఇక ఆ లాంటి పదుపాయాలు లేనివారిని, పునరావాసం కల్పించడానికి అర్హులైన వారిని రక్షణ కేంద్రాలకు పంపి చేస్తారు. ఇక్కడ వారిని చాలా కాలం వుంచుతారు. వారిని పునరుద్ధరించే కృషి వీళ్లకి ఇక్కడే ప్రారంభమవుతుందని చెప్పవచ్చు.

ఈ రక్షణ కేంద్రాలలో వీరికి ఏదైనా ఒక వృత్తిలోనూ లేదా ఒక పరిశ్రమలోనూ తరిఫీదు శిక్షణ యబడుతుంది. ఈ తరిఫీదు పూర్తి చేసుకున్న వారికి ఈ కేంద్రానికి అనుబంధించివున్న ఉత్పత్తి కాలంలో ఉద్యోగమిస్తారు. అయితే కొంత మంది తమంతట తామే బయట ఏదైనా ఒక వ్యాపారం చేసుకుంటూగాని లేదా వృత్తిపనులు చేసిగాని పొట్ట పోసుకోవచ్చును. అలా స్వంతంగా జీవం ఆర్జించుకోలేనివారిని ఈ కేంద్రంలోనే వుంచి వారికి తగినపని కల్పిస్తారు.

అవివేక జీవనానికి అలవాటుపడిన మహిళలను, వివిధ నేరాలకు శిక్షలు అనుభవించి విడుదలై వచ్చిన వేశ్యలను—లూ మొదట్లో వారి కందరినీ ఒకేచోట వుంచడం మంచిదికాదు. కాబట్టి వివిధ తరగతుల వారిని వివిధ రక్షణ కేంద్రాలలో వుంచుతారు.

ప్రభుత్వ కానుక

మహిళలు, బాలికలే అవివేక జీవనాలకు లోనవక ఒక బిల్లును ఆమోదించడం, రాజమండ్రిలో మొదటి రక్షణ కేంద్రాన్ని స్థాపించబడడం-రెండూ ఒకేసారి జరిగాయి. ఈ బిల్లును రాజ్యసభ యిలా ఆమోదించవలసివుంది. పార్లమెంటు ప్రముఖ సమావేశంలోనే యీ బిల్లును ఎగువసభ ఆమోదించగలదని, అది చట్టం కాగలదని ఆశించబడుతోంది. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ, సాంఘిక నైతిక పరిశుద్ధ సంఘంచేసిన సూచనలో చాలా వాటిని తోడ పతితలో ఆమోదించబడిన యీ బిల్లులో చేర్చారు.

అనుబంధ ప్రశ్నలకు శ్రీ దాతార్ సమాధానమిస్తూ రాజప్రముఖ్, ఉపరాజప్రముఖ్ పదవుల రద్దుకు, మాజీ సంస్థానాధిపతుల భరణాలకు ఏమీ సంబంధంలేదని, మామూలుగానే వారికి భరణాలు చెల్లించబడుతున్నవని అన్నారు. వాటిని రద్దుచేసే ఆలోచనలేదనికూడా ఆయన అన్నారు.

ఈ భరణాలను తగ్గించుకోవలసిందని, లేదా వదులుకొని మానవలసిందని ప్రధాని చేసిన విజ్ఞప్తి ఏమైందని శ్రీ రామచంద్రారెడ్డి ప్రశ్నించగా, ఆ విజ్ఞప్తి అలాగే వుందని శ్రీ దాతార్ అన్నారు.

అందరికంటె ఎక్కువగా ఈ భరణం ఎవరికి గిట్టుతున్నదని శ్రీ కామత్ ప్రశ్నించగా వి-మీకు ముట్టుతున్నదని, సాలీనా 50 లక్షలు అయిన కీర్తబడుతున్నవని మంత్రి శ్రీ దాతార్ జవాబు చెప్పారు.

రాజప్రముఖ్ గిరి రద్దు ఫలితం

సాలీనా 24 లక్షలు ఆదాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—రాజప్రముఖ్, ఉప రాజప్రముఖ్ పదవులను రద్దు చేయడంవల్ల ప్రభుత్వానికి సాలీనా 24 లక్షల రూపాయలు ఆదాయం రాగలదని హోం వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దాతార్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు శ్రీ దాతార్ సమాధానమిస్తూ రాజప్రముఖ్, ఉపరాజప్రముఖ్ పదవుల రద్దుకు, మాజీ సంస్థానాధిపతుల భరణాలకు ఏమీ సంబంధంలేదని, మామూలుగానే వారికి భరణాలు చెల్లించబడుతున్నవని అన్నారు. వాటిని రద్దుచేసే ఆలోచనలేదనికూడా ఆయన అన్నారు.

ఈ భరణాలను తగ్గించుకోవలసిందని, లేదా వదులుకొని మానవలసిందని ప్రధాని చేసిన విజ్ఞప్తి ఏమైందని శ్రీ రామచంద్రారెడ్డి ప్రశ్నించగా, ఆ విజ్ఞప్తి అలాగే వుందని శ్రీ దాతార్ అన్నారు.

అందరికంటె ఎక్కువగా ఈ భరణం ఎవరికి గిట్టుతున్నదని శ్రీ కామత్ ప్రశ్నించగా వి-మీకు ముట్టుతున్నదని, సాలీనా 50 లక్షలు అయిన కీర్తబడుతున్నవని మంత్రి శ్రీ దాతార్ జవాబు చెప్పారు.

1955-56 సంవత్సరానికి కార్మికులకు రి వెలం బోనస్‌ను ఇవ్వడానికి రాజసభలో మిల్స్ కంపెనీ ఆమోదించిందని, దీని ప్రకారం 1200 మంది కార్మికులకు 1,75,000 రూపాయలు బోనస్ రూపంలో కార్మికుల యూనియన్ కార్యదర్శి ప్రకటించారు.

కాశీ బ్రాండ్

సైయిన్‌లెస్ ఉక్కు పాత్రలు

ఎన్. కాశి విశ్వనాథ అయ్యర్

(ప్రొప్రయిటరు : కైలాస్ అండ్ కో)

141, మింట్‌స్ట్రీట్, మదరాసు-1.

టోకు అండ్ చిల్లర వర్తకులు

ఉమ్మడియార్పతయారుచేసిన

పాదం పేలాస్, ముక్కుచట్టి బాదం కంచాలు, టిఫిన్ కారియర్లు వగైరా అమ్మకానికి దొరకును.

మందార ఆకు, ఆంధ్ర నేతిచెంబు, కెటిల్స్, థెర్మాస్ ఫ్లాస్కులు, పూలబుట్టలు, రోజ్ వాటర్ జగులు, బహుమతి పెట్టెలు, అనేక రకాల ఫ్యాన్సీ సామానులు లోకు ధరలకు దొరకును.

ఓం తత్ సత్ — కే. టి. కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టు రోగ నివారిణి.

భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి.

మేహరోగ నివారణ మాత్రమే, లేప్యము.

నల్లమేహ, ఎర్రమేహ, పాడలు, మేహరణములు, తిమిర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, మూతకవ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్ళ చేతులు మంటలు, రక్త బలహీనం, గజ్జి, దురద, పీరువమ్టం, మూలవ్యాధి, మలబద్ధకం మొదలైన అన్నివిధముల దుర్నీరు వ్యాధులను సులభముగా పోగొట్టును.

40 రోజులకు (1 మండలము) మాత్రమే. లేప్యము రు. 6/- తపాల్ ఖర్చులువేరు.

వివరములకు కేటాలగులో చూడవచ్చును.

కే. టి. కృష్ణమూర్తి ఆచారి అండ్ సన్సు, 5/22, మేల్‌మాయిల్ పోస్టు, (N.A.Dt.)

మద్రాసు సిటీ మధ్యలో

హెూటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

- మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాటిలి వద్దనే రవాణా వసతులు కలవు.
- పోయిన సుఖప్రదమైన వసతి ఏర్పాటు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రత్యేకమైన భోజన సదుపాయములు కలవు.

టెలిఫోన్ : 84170

రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూ దేశమంతటా దొరకును

రీటా హెయిర్ టానిక్

* * * *

ఇదంతా నాలుగు సంవత్సరాల క్రితం సంగతి. ఆ మధ్యలో తొంభై సంవత్సరాలు తంబ తప్పేసరికి—పోయిన తంగళి పాఠకులకు వివరిస్తాము.